# Meeting in Doha

August 31, 2021

# దోహాలో సమావేశం

ఆగస్ట్ 31, 2021

1. ఖతార్‌లోని భారతీయ రాయబారి దీపక్ మిట్టల్ నేడు దోహాలో తాలిబన్ రాజకీయ కార్యాలయ అధిపతి షేర్ మహమ్మద్ అబ్బాస్ స్టానెక్జాయ్‌ను కలుసుకున్నారు. తాలిబన్ పక్షం అభ్యర్థన మేరకు ఈ సమావేశం దోహాలోని భారతీయ రాయబార కార్యాలయంలో చోటుచేసుకుంది.

2. ఆఫ్ఘనిస్థాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల రక్షణ, భద్రత అలాగే వారిని సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తీసుకురావడంపై చర్చల్లో దృష్టిసారించారు. భారత్‌కు రావాలనుకుంటున్న ఆఫ్ఘన్ జాతీయులు, ప్రధానంగా మైనారిటీల అంశం కూడా చర్చకు వచ్చింది.

3. ఆఫ్ఘన్ నేలను ఏ విధంగా కూడా భారత్ వ్యతిరేక కార్యకలాపాలు అలాగే ఉగ్రవాదానికి ఉపయోగించుకోకుండా చూడాల్సిందేనని రాయబారి మిట్టల్ భారత్ వైపు నుంచి ఆందోళనలను లేవనెత్తారు.

4. ఈ అంశాలన్నింటినీ సానుకూలంగా పరిష్కరిస్తామని తాలిబన్ ప్రతినిధి భారతీయ రాయబారికి హామీనిచ్చారు.

**న్యూఢిల్లీ**
**ఆగస్ట్ 31, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.